

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

28 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


### రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల డిమాండ్లను

# నెరవేర్చాలి



## వెంకన్న యాదవ్, అంజయ్య

**మిర్యాలగూడ, నవభూమి అక్టోబర్ 27 :** వికలాంగుల హక్కుల పోరాట సమితి (వైహెచ్పిఎస్) నియోజకవర్గ ముఖ్య నాయకుల, భవిష్యత్ కార్య చరణ సమావేశానికి ముఖ్యఅతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ విహెచ్పిఎస్, ఎండి. అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వికలాంగులకు రూ.6,016 రూ పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొత్త వెంకన్న యాదవ్ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.6,016లు అమలు చేయాలన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. యండి అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ 2016 చట్టం అమలు చేయాలని, వివాహ ప్రోత్సాహక బహుమతి రూ.5 లక్షలు పెంచాలి. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. 40 శాతం ఉన్న వికలాంగులకు మోటార్ సైకిళ్లు, బ్యాంకు కాన్సెప్ట్ లేకుండా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రైవేట్ సంస్థల్లో వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు మేక నాగరాజు, పాల్వాయి సుధాకర్, మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, దర్శనం సైదులు, తాళ్లపల్లి సురేష్, మదన్ మోహన్ నాయక్, రాచూరి సైదులు, జోరిగే గంగాధర్, సుధాకర్, సురేష్, పరమేశ్వరి, తగుళ్ల వెంకన్న, నగేష్, సాజిద్, పి.జగదీష్, కనకం శ్రీను , ఖమర్జ బేగం, జమీల బేగం , సత్యనారాయణ, నజీరుద్దీన్ బాబా పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





### పండ్ల దుకాణంపై దూసుకెళ్లిన కారు..తప్పిన

# పెను ప్రమాదం



**నల్గొండ –నవభూమి:** నేరేడుచర్ల లోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం రాత్రి మిర్యాలగూడ నుండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వస్తు ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణంపై కి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో పండ్ల దుకాణం వద్ద నలుగురికి గాయాలయ్యాయి. వారిని హుటాహుటిన 108 లో ఆసుపత్రికి తరలించారు. పొనుగోడుకు చెందినదిగా అనుమానిస్తున్న వాహనం ప్రధాన కూడలి వద్ద జనసంచారం రద్దీగా ఉన్న సమయంలో వేగంగా రావడం.. పండ్ల దుకాణం పైకి దూసుకు వెళ్లడం..పక్కనే స్ట్రీట్ ఫుడ్ నిర్వహిస్తున్న ప్రాంతంలో పదుల సంఖ్యలో జనం అల్పాహారం స్వీకరిస్తున్న సమయంలో ఇలా జరగడంతో స్థానికులు ఆందోళన చెందారు. అయితే తృటి ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పండుగ సీజన్ కావడం ప్రధాన చౌరస్తా వద్ద పోలీసులు నియమించకపోవడంతో తర చుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

## సిపిఎం సీనియర్ నాయకురాలు పోచమ్మ మృతి




2

# బిసి బాలికల గురుకులాల జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్











**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 27:–**మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించి బాలికలతో కలసి వాలిబాల్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు ఇలాంటి క్రీడల్లో రాణించాలన్నారు.క్రీడలు నిర్వహించడం వలన వారిలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడ నైపుణ్యం కూడా పెరుగుతుందని అన్నారు. బాలికలను ఇలాంటి క్రీడల్లో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని వారు సంకల్పిస్తే ఏదైనా సాధించగలరన్నారు. కార్యక్రమంలో గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ సంధ్య, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకూరు సత్యనారాయణ, సజ్జల రవీందర్ రెడ్డి, భీమ్లా, , బిఎల్ఆర్ బ్రదర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు..

# ఐసీడిఎస్ ప్రాజెక్టు, అంగన్వాడి కేంద్రాల్లో ఉపయోగంలోకి రాని ప్రీ స్కూల్ మెటీరియల్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 27:–** అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయిన ప్రీ స్కూల్ మెటీరియల్ ఇంకా ఐసీడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లోనే, అంగన్వాడి కేంద్రాల్లోనే ఉపయోగంలోకి రాకుండా ఉన్నాయి. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్యనందించే కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ. మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడిల పిల్లల కోసం రీడింగ్ మాట్, రౌండ్ టేబుల్స్, బుక్స్ స్టాండ్, యూనిఫాం దుస్తులు దామరచర్లలోని 180, మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని 70 అంగన్వాడి కేంద్రాలకు అందించడంలో భాగంగా మెటీరియల్ వచ్చింది, ఉపయోగంలోకి రాలేదు. వృధాగా ఉన్న మెటీరియల్ ను ఎప్పుడు పంపిణీ చేస్తారు, ఉపయోగంలోకి తీసుకు వస్తారు అని ఆయా ప్రాజెక్టు ఆఫీసర్ల ఆర్.మమత, ఎన్.చంద్రకళలను ప్రశ్నించగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సిఎం ఎ. రేవంత్ రెడ్డి, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు త్వరలో పంపిణీ చేస్తారని తెలిపారు.

# అవమానంతో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

## ఆరుగురుపై కేసు నమోదు

**పెన్‌పహాడ్‌, అక్టోబర్27(నవభూమి)** అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో చోటు చేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం మాచారం గ్రామానికి చెందిన ఎగ్గడి శ్రీనివాస్ (45) సంవత్సరాలు గ్రామంలో ఆదివారం చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. వివరాల్లోకి వెళితే బోల్లక జానయ్య కు కొంత డబ్బు అవసరమై అప్పు కొరకు పెన్ పహాడ్ గ్రామానికి చెందిన సైదులు వద్ద 50వేల రూపాయలు అప్పుగా బోల్లక జానయ్య తీసుకున్నాడు. ఈ అప్పుని చెల్లించటానికి జానయ్య భార్య సైదమ్మ. భర్త మీద నమ్మకం లేక శ్రీనివాసుని తోడు గా పంపించినది . కొన్ని రోజుల తర్వాత అప్పు చెల్లించమని సైదులు,జానయ్య సైదమ్మ దంపతులను అడగగా నేను ఎప్పుడో డబ్బులు పంపించాను మీకు ఇవ్వలేదా అని సైదుల్ని ప్రశ్నించింది సైదమ్మ. తాను నాకు డబ్బులు చెల్లించలేదని ప్రామిసర్ నోటు చూపించాడు. భర్త మీద నమ్మకం లేకనే శ్రీనివాసుని పంపించాను కదా వీళ్లు డబ్బులు ఏం చేశారు అని. రెండు మూడు సార్లు పంచాయతీ పెట్టించారు. సైదమ్మ వారి కుటుంబ సభ్యులు అన్న మాటలకు మనస్థాపం చెంది ఎగ్గడి శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో మృతికి కారకులైన జానయ్య ఇంటి ఆవరణంలో ఆందోళన చేపట్టారు.సూర్యాపేట, చివ్వెంల ఎస్సైలు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.



# రోలర్ స్కేటింగ్ పోటీల్లో శతమన్యుకు బంగారు పతకం




**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 27:–** హైదరాబాదులోని జిఆర్ ఎస్ అకాడమీ వారు ఆదివారం నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీలలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన బట్టు శతమన్యు బంగారు పతకం సాధించాడు. హైదరాబాద్ కూకట్పల్లిలో నిర్వహించిన అంతర్ పాఠశాలల పోటీల్లో 9 ఏళ్ల వయసులోపు విభాగంలో మొదటి స్థానం సాధించాడు. మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ స్కూల్లో నాల్గవ తరగతి చదువుతున్నాడు. పట్టణానికి చెందిన స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రమాదేవి న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లుల కుమారుడైన శతమన్యు గతంలో జిల్లా రాష్ట్రస్థాయిలో పలు బహుమతులు సాధించాడు. బంగారు పతకం సాధించిన శతమన్యును పలువురు అభినందించారు

# ఖబ్జా చేసి సీలింగ్ భూముల పట్టా రద్దు హర్షణీయం: ఖబ్జాదారులపై కేసు నమోదు చేయాలి

## కాంగ్రెస్ నేత బెజ్జం సాయి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 27:–**మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 66, 67లోని సీలింగ్ ఖబ్జాల పట్టాలను రద్దు హర్షణీయమని, కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, ఎంపిటీసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి కోరారు. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సీలింగ్, అసైన్డ్ భూములు కొనడం, అమ్మడం నేరమని తెలిసి కూడ అధికారంలో ఉన్నాం మమ్ముల ఎవరేమి చేస్తారని గట్టి నమ్మకంతో కొన్నారని, తాను కాంగ్రెస్ నాయకుడిగా ఈ విషయం ప్రజలకు తెలియ జేస్తే బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనను అరెస్టు చేయించి జైలులో పెట్టారన్నారు. ప్రస్తుతం ఆ పట్టాలను దామరచర్ల తహసీల్దార్ రద్దు చేస్తే బిఆర్ఎస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని, చట్టబద్ధంగా కొన్నామని బుకాయిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గం కబ్జాలకు గురైన సీలింగ్, ప్రభుత్వ భూములను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# సిపిఎం సీనియర్ నాయకులు పోచమ్మ మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 27:–** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ కు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు పర్వతం పోచమ్మ (82) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పోచమ్మ విశేష కృషి చేశారన్నారు ఆమె మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరం నాయక్, మేకల నిరంజన్ మనర్, కుంచెం ఎల్లయ్య, కోటయ్య, వెంకటయ్య, జగన్ నాయక్ పాల్గొన్నారు

